## సినిమాస్కోప్‌లో 'అడవి మనుషులు'

అహోబిలం అడవిలోయలోనూ, ఒగినికల్ ఫారెస్ట్‌లో అతి వేగంగా ప్రవహించే జలపాతం వద్దనూ, కొండాకోండలు కారడవుల మధ్య భయంకర క్రూరమృగాలతో చిత్రనిర్మాణం సాగిన 'అడవి మనుషులు' చిత్రం విశాలాంధ్ర ప్రజలకు పి. యస్. ఆర్. పిక్చర్స్‌వారు అందించు అత్యద్భుత కానుక కాగలదు. ఈస్ట్‌మన్ కలర్‌లో – సినిమాస్కోప్‌లో కనువిందుగా రూపొందింపబడిన ఈ చిత్ర విచిత్ర వన్యమృగాల చిత్రంలో అనామిక, లీల, రాజేశ్వరి, సుశీల, మనోహర్, ప్రభాకర్, రామకృష్ణ, భీమరాజు, అంజన్‌కుమార్, కె. కె. రెడ్డి మున్నగు నటీనటులతో పాటూ ఎందరో జూనియర్ తారలు అడవి మనుషులుగా పాల్గొని నటించారు.

లోగడ అనేక పౌరాణిక, జానపద, సాంఘిక, క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలను సమర్పించిన ప్రముఖ సంస్థ పి.యస్.ఆర్. పిక్చర్స్ నిర్మాత శ్రీ పింజల సుబ్బారావు గారు ఈసారి ఎంతో సాహసవంతంగా ఈ జంగిల్ చిత్రాన్ని నిర్మించారు.

షూటింగ్ కార్యక్రమములు పూర్తయి, రీ-రికార్డింగ్ మున్నగు తుది మెరుగులతో త్వరలో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రానికి ప్రముఖ రచయిత, డైరెక్టర్ శ్రీ జి. కె. మూర్తి దర్శకత్వం నిర్వహించారు. కెమెరా: పి. దేవరాజ్, సంగీతం ఎం. సత్యం.. ప్రెస్ రిలేషన్స్: శ్రీ కృష్ణ.

ర ర ర

## 'కాలాంతకులు'

లోగడ అనేక అత్యుత్తమ చిత్రాలను అఖిలాంధ్ర ప్రజలకు అందజేసిన ప్రముఖ నిర్మాత శ్రీ డి.వి.యస్. రాజు గారు ఈసారి కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ బేనర్ క్రింద ఈస్ట్‌మన్ కలర్‌లో జనాకర్షణీయంగా నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి 'కాలాంతకులు' అనే పేరును నిర్ణయించారు. థ్రిల్లింగ్ ఆక్షన్‌తో కూడిన ఈ చక్కని కుటుంబగాథా చిత్రంలో శోభన్ బాబు, సత్యనారాయణ రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, సత్యేంద్ర కుమార్, రమణమూర్తి, సారధి భీమరాజు, జయసుధ, కాంచన, మాధవి, శుభ, పండరీబాయి మున్నగు తారాగణంతో పాటు కాంతారావు అతిథినటుడుగా నటిస్తున్నారు.

చిత్రం క్లయిమాక్స్ సందర్భంలో–30 మోటారు సైకిల్స్‌పై అగంతకులు రాకెట్ వేగంతో దూసుకు వచ్చి భీభత్సంగా పోరాడే సాహసోపేతమైన సన్నివేశాన్ని యింతవరకు తెలుగు చిత్రాలలో కనీ వినీ ఎరుగని పంథాలో విశేష ఆకర్షణీయంగా చిత్రీకరించారు. ఊటీలోనే మూడు వంతులకు పైగా నిర్మాణం సాగిన

★

కె. జి. ఫిలింసు వారి

"రత్తాలు – రాంబాబు"

చిత్రంలో

– జయంతి – రంగనాథ్.

★






## 'కన్నవారిల్లు' లో విమల విషాద గాధ?

ఇంతకుముందు మా నలుగురి పెద్దఅమ్మాయిల కన్నీటి గాథలు మీకు తెలుపుతున్నాను. ఇప్పుడు మా ఆఖరి అయిదో అమ్మాయి విషాదగాథ వినండి...

మా ఆఖరిదాని పేరు విమల. చిన్నప్పట్నుంచీ చిలిపి చేష్టలతో వాళ్ళ నాన్నగారి దగ్గిర చనువుగా తిరిగేది విమలా, మా మేనల్లుడు శంకరం యిద్దరూ పరస్పరం ప్రేమించుకున్నారు. ఈ సంగతి నాకంటే ముందుగా మా వారికే తెలిసింది. ప్రేమకు పెళ్ళి, పెళ్ళికి ప్రేమా అవసరం. అంచేత ప్రేమించుకున్న విమలా శంకరంల పెళ్ళి చేసేద్దామని మా వారు అన్నారు. శంకరానికి రాజకీయాలంటే తగని వెర్రి. అయినా పెళ్ళి అయితే ఆ వెర్రి కాస్తా కుదురుతుందని భ్రమపడ్డాం_పెళ్ళి చేశాం. శంకరం తనకేదో ఫ్యాక్టరీలో ఉద్యోగమయిందని విమలనీ తనతో తీసికెళ్ళాడు. చిలుకా గోరింకల్లా కలు కుతూ కాపురంచేసుకుంటారని మురిసిపోయాం. కాని అది మూన్నాళ్ళ ముచ్చటగా ముగిసి పోయింది. ఏ చేతులతో అత్తవారింటికి పంపేనో ఆచేతులజోనే కమిలి పోతున్న విమలను కన్నవారింటికి తీసుకు రావల్సిన పరిస్థితి కలిగింది. ఐదుగురు ఆడపిల్లలనూ గుండెలమీద కుంపటిలా భరించవలసొచ్చింది. నిలవడానికి నీడలేదు. దమ్మిడీ రాబడివచ్చే మార్గంలేదు. ఎలాగ? ఈ సమస్యలో చిక్కుకొని మా వారు మతిభ్రమణతో ఇల్లు విడిచి ఎక్కడకో వెళ్ళిపోయారు.

కష్టాల కడగండ్లతో, కన్నీటి వడగళ్ళతో మా బ్రతుకులు బండబారవలసిందేనా? చివరికి ఏమి జరిగింది మా బ్రతుకులు ఎలా తెల్లవారింది! 'కన్నవారిల్లు' చూడండి తెలుస్తుంది!

ఇట్లు: అభాగ్య తల్లి _ శారద.

ఇలా తమ అంతులేని సహార్తిల విషాద గాథలు తెలుపుతని కన్నీళ్ళు కార్పించే ఆ మాతృమూర్తి పాత్రలో ఆంధ్రుల అభిమాన నటి శ్రీమతి అంజలీదేవి హృదయాన్ని కరిగించేలా లీనమై నటించింది.

ఈ 'కన్నవారిల్లు' చిత్రం అంజలీ పిక్చర్స్ బేనర్ క్రింద శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వంలో రూపొందింప బడింది. కరుణరస ప్రధానమైన ఈ కుటుంబగాథ చిత్రంలో అంజలీదేవి, షేన్నిగ్రాండై నిర్మల, దీప, విజయలక్ష్మి, వై. విజయ, రజనీ, జయమాలిని, రమాప్రభ, సత్యనారాయణ, రావుగోపాలరావు, మోహన్ బాబు, నారాయణరావు, గిరిబాబు, శరత్ బాబు, ఈశ్వరరావు, నాగేష్, సాక్షిరంగారావు మున్నగు నటీనటులు నటించారు. శ్రీ బాలమురుగన్ కథకు శ్రీ సత్యానంద్ సంభాషణలు లిఖించారు. పాటలు: సి. నారాయణరెడ్డి, వేటూరి సుందరరామమూర్తి; కెమెరా: వి. యస్. ఆర్. కృష్ణారావు; నిర్మాత_సంగీతం: శ్రీ పి. ఆదినారాయణరావు; ప్రెస్ రిలేషన్స్: శ్రీకృష్ణ.

* * *

## 'ప్రేమ-పగ'

లోగడ అమృతా ఫిలింస్ పతాకం క్రింద ప్రజారంజకమైన చిత్రాలను విశాలాంధ్ర ప్రజలుకు సమర్పించిన శ్రీ ఎం. బాలయ్య, బి. ఇ. ఈ సారి తమ పంచమ కానుకగా 'ప్రేమ_పగ' అనే చక్కని సెంటిమెంట్ కథాగమనంగల కుటుంబ చిత్రాన్ని రంగుల్లో రమణీయంగా నిర్మించి సమర్పింకదలచారు.

మురళీమోహన్, బాలయ్య, సత్యనారాయ, ప్రభాకరరెడ్డి, సత్యేంద్ర కుమార్, మాధా, చక్రపాణి, సావిత్రి మున్నగు వారు నటిస్తున్నారు.

ప్రజల హృదయాలను ఆకట్టుకొనేలా మధురమైన కథలను సృష్టించి_చిత్రాలను నిర్మించే శ్రీ ఎం. బాలయ్య గారు ఈ 'ప్రేమ_పగ' చిత్ర కథను కూడా ఆయనే రూపొందించారు.

శ్రోతలను తన్మయానంద తరంగాలపై తేలియాడించే కమనీయ సంగీత సారధ్యాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ యస్. రాజేశ్వరరావు చేపట్టారు. యస్. యస్. లాల్ ఛాయాగ్రహణం, వీరప్ప కూర్పు, కనుమర్తి కృష్ణమూర్తి నృత్యం, కదరవల్లి నాగేశ్వరరావు కళ, రెడ్డి కాశీదాసు ప్రొడక్షన్ బాధ్యతలను నిర్వహిస్తున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ డైరెక్టర్ శ్రీ బి. వి. ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాతలు: అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు, ప్రెస్ రిలేషన్స్: శ్రీకృష్ణ.

ఇతరులు చెప్పే మంచిని వినని వ్యక్తి ఇతరులను శాసించలేడు.

—థామస్ కేంఫిన్.

రాజకీయ అరాచకం నుండి మనల్ని రక్షించగలిగేది విద్య ఒక్కటే. విద్యావంతుడు రాజకీయకోరల్లో చిక్కుకోడు. భ్రమలేవీ అతన్ని ప్రలోభపెట్టవు.

—యచ్. మన్.

సంపాదించే సమయంతో ఆదు కోసుకోవడం చేతకానివాడు, చివరకు అరిగిన తిరగలిలా ఓమూలకు చేరుతాడు, నిరుపయోగంగా బ్రతక వలసివస్తుంది.

నీవు సంపాదించేదానికన్నా తక్కువ ఖర్చు చేయగలగడం నేర్చుకోగలిగితే నిన్ను మించిన ఆర్థికనిపుణుడు ఉండడు. అదే బ్రతుకులో మహేంద్రజాలం.

—ప్లాంకిన్.

మనశ్శాంతి కోసం యాత్రలుచేసినా, ప్రపంచం యావత్తు పర్యటించినను అది లంభింపక పోవచ్చు. నీమనస్సు, నీలోనే ఉంది. దాని కోసం ఎక్కడికీ పరిగెట్టిపోవడం అవివేకం.

—హోరస్.

ఏదీ పట్టించుకోనివాడు హాయిగా జీవిస్తాడు.

—జర్మన్ సామెత.

(సేకరణ: శ్రీ నందివాడ వెంకటరమణ.)

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులుకాదు. —సంపాదకుడు.

మీ బంధుమిత్ర సమేతంగా దర్శించండి!!

కోడైకానల్

దక్షిణ దేశంలో వేసవికాలపు విశ్రాంతి కేంద్రం
మీరు విశ్రాంతి పొందుటకు అధునిక
సదుపాయాలతో కూడిన

హాలిడేహోం

(విశ్రాంతి మరియు భోజన భవనం)
కోడైకానల్ - 624101.
ఫోన్ : 257 గ్రామ్స్ : "హాలిడేహోం"

9-4-78 నుంచి ప్రారంభమై వేసవి కాలం పూర్తి అయ్యే వరకూ తెరిచియుండును. రుచికనుగుణమైన, పాశ్చాత్య ఫక్కీలోకాని, భారత సంప్రదాయ రీత్యాకాని (శాఖాహార మరియు మాంసాహార) భోజనం ఇక్కడ సమకూడుతుంది.

: ఇదికూడా మనదే :

నవనాగరికమైన "లగ్‌షురి"కి ఎదురుచూడండి

జయాలాడ్జి
హోటెల్ జయరాజ్
కోడైకానల్
(బసచేయుటకు మాత్రమే)
సంవత్సరం పొడుగునా తెరిచియుండే—

... పాక్యియ దీపం ...

(రుచికరమైన శాఖాహార భవనం)
కోడైకానల్ - 624101.
(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

ATHMAS

# పెద్దల అభిప్రాయాలు

మనం ఎపుడూ ఏదో ఒకటి ఆశిస్తూనే ఉంటాం. ఆశ నెరవేరినా నెరవేరక పోయినా మనిషిలో ఆశ చావదు.

—జాన్సన్.

సుఖమన్నది రెండుచక్రాలబండి. ఒకటి మనస్సు చైతన్యవంతం కావాలి. రెండు శారీరకమైన అనుభవం కావాలి. ఆ రెండు కలసినపుడే సుఖం లభిస్తుంది.

—హోంబోల్ట్.

ఒరుల ఔన్నత్యాన్ని సహించలేకపోవడం ఒకవిధంగా మనిషి నైతిక పతనాన్ని సూచిస్తుంది. తాను ఎంత మేధావి అయినా ఇతురగొప్పదనాన్ని గుర్తించి, గౌరవించలేనివాడు మూర్ఖుడు.

—బెయిలీ.

బాధలను మరచిపోవడానికి ఏదైనా పని కల్పించుకొని చేయడం విస్కీకన్న మంచి ఫలితాన్నిస్తుంది.

—థామస్ ఎడిసన్.

కీర్తివల్ల, అధికారాన్ని మించిన శక్తి ఏర్పడుతుంది.

—బల్వార్.

తనలేమిని గుర్తించినవాడు దానికోరలు పీకివేయగలడు. కాని దారిద్ర్యం అనుభవిస్తూ గర్వప్రదర్శించే వ్యక్తి ఎపుడూ దరిద్రుడే.

—యల్. ఇ. లండన్.

స్వర్గమెక్కడో ఉన్నదనుకోవద్దు. ఈ ప్రపంచమే స్వర్గం. అనుకొని నీవు చేయగలిగిన దందా చేసుకో.

—కింగ్స్లీ.

భ్రాంతిని అతిక్రమించిడమే జ్ఞానం.

—జార్జి శాంతాయన.

జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధావ సూత్రం.

—టారెన్స.

ఒక మలపిని హత్యచేయుడంకన్న ఒకరి వ్యక్తిత్వాని హత్యచేయడం దారుణం. అందుకే కత్తికన్న నాలుక పదునైంది అంటారు.

—టి. ఎడ్వర్డ్.

ప్రజలను కొంతకాలం మోసగించవచ్చు. కొందరిని ఎల్లకాలం మోసగించవచ్చును. కాని అందరినీ ఎల్లకాలం మోసగించడం సాధ్యం కాదు.

—లింకన్.

డబ్బులేకపోయినా తృప్తిఉన్నవాడు ధనికుడు. సంపదలు ఉండి తృప్తిలేనివాడు దరిద్రుడు.

—డబ్ల్యు. షేక్స్పియర్.

---

నుండీ బీదలపైనా, ముష్టి వాళ్ళపైనా ఆదరణ, అభిమానం పెరగడం జరిగాయి. తనకి ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. తను కూడా ఒకప్పుడు ముష్టివాడేనని. రంగనాధంగారు ఆదరించక పోతే తనుకూడా అడుక్కు తినవలసిన వాడని మహాలక్ష్మిని కొట్టినందుకు ఆవిడ ఎక్కడవున్నా కాళ్ళపై పడి "క్షమాపన చెప్పుకుందాం" అని మహాలక్ష్మి కోసం వెదకడం మొదలు పెట్టాడు. ఊరూ-వాడా, పల్లె-పట్నం అంతా గాలించాడు. కానీ ఫలితం లేకపోయింది.

మహాలక్ష్మిని చూడని మోహన్ నిరాశతో, దుఃఖముతో కుమిలిపోసాగాడు.

ఏయమ్మ నాల్గు మెతుకు పడేస్తాదోనని వెతుక్కుంటూ పోతాం బాబూ, మగదిక్కు ఆడ దిక్కు లేని ఒంటి దాన్ని బాబు, దరమ పెబువులు గనక మీ రకత మిచ్చి నన్ను బతికించారు. మీ మేలు ఈజన్మములో మరవను బాబూ'' అంటూ బొంగురు గొంతుకతో రాను రాను అస్పష్టంగా ముసలమ్మ మాటలు గోచరించాయి.

ఆమె మాటలు విన్న రామోహన్ -

"ఆగు...నువ్వు ఎక్కడికీ వెళ్ళవద్దు. నాకు బోలెడు ఆస్థివుంది, అంతస్తువుంది. కాని అమ్మ అని పిలిచే అదృష్టం లేకుండానే చిన్నతనంలోనే అమ్మనూ, నన్నూ వేరు చేసాడా భగవంతుడు. మా అమ్మ నాకు నేనని తెలియని వయసులోనే మాయమయింది ఇప్పుడు నేను ఒంటరి వాడిని. ఈనాటి నుండి నీకు అభ్యంతరం లేకపోతే నాకు అమ్మవమ్మా నాకోరిక తీర్చమ్మా అంటూ ఆవేశంగా మాట్లాడుతూ ఆరాటపడుతున్నాడు.

ముసలమ్మ కళ్ళు ఆనంద బాష్పములతో నిండాయి. మనసు సంతోషంతో ఉప్పొంగి పోయింది. రామోహన్ కోరిక నిజం చేసింది. తనభిక్షాటనకు స్వస్తి అయింది. రామోహన్ తల్లిగా బాధ్యత వహించింది. ఆవిడే మహాలక్ష్మి.

మహాలక్ష్మి ఏమి చెప్పితే అది చేసి తీరేవాడు. బ్రాంది మానేయమంది, మానేసాడు. సిగరెట్ కాల్చడం మానేయమంది. మానేసాడు. ఆడ వాళ్ళతో షికారుకి వెళ్ళవద్దంది. మానేసాడు.

మహాలక్ష్మి ఏం చెప్పితే అది రామోహన్ చెయ్యడం కొందరికి అసూయ కలిగించింది. "ఆఫ్టరాల్...ఒక ముష్టిది...చెప్పినట్టు ఒక లక్షాధికారి వినడమా?...ఛీ...ఛీ...ఎంత అవమానం'' అంటూ రామోహన్ చెవిన పడ వేసారు. రాను రాను మహాలక్ష్మి మాట అంటేనే చిరాకెత్తేది రామోహన్‌కు. ఒక రోజు తన విషయంలో జోక్యం చేసుకుందని ఆవిడ మీద చెయ్యి కూడా చేసుకున్నాడు "తన మీద అంత కక్ష వున్నపుడు తనెందుకు మోహన్ దగ్గరుండాలి'' అని అనుకున్న మహాలక్ష్మి కళ్ళలో మునపటి ఆనంద బాష్పాలు తొలగిపోయి దుఃఖముతో కన్నీరు చోటు చేసుకున్నాయి.

మహాలక్ష్మి దుఃఖముతో రామోహన్ ఇల్లు విడిచి బయలు దేరింది గమ్యం లేని చోటికి.

మహాలక్ష్మిపై చేయి చేసుకున్నాడు గాని మోహన్ మనసు పరి పరి విధాల బాధించ సాగింది. కళ్ళు రెండూ నులుముకుంటుం గతాన్ని నెమరి వేసుకున్నాడు. అదే తన తండ్రి చెప్పిన తన కథ. సరిగ్గా ఇరవై సంవత్సరాల క్రితం దసరా పండగనాడు ఉత్సవాలు జరుగు తున్నాయ్. రంగనాథంగారు ఆ ఉత్సవాలను చూడాలని కుతూహలంగా కారులో బయలు దేరారు, మధ్యలో కారు క్రింద రెండేళ్ళ అబ్బాయి పడటం, ఆ అబ్బాయిని హాస్పిటల్‌లో చేర్పించి గాయాల్ని మాన్పించటం చేసారు కానీ ఆ అబ్బాయి అవతారాన్ని బట్టి ముష్టి వాళ్ళ తాలూకా అని అనుకున్నారు.

రంగనాథంగారికి పిల్లలెవరూ లేక పోవడంతో తనే ఆ అబ్బాయిని పెంచుకోవడం, తరువాత రెండేళ్ళకు రంగనాథం భార్య చని పోవడం జరిగాయి. రంగనాథంగారు పెంచు కున్న ఆ అబ్బాయే ఈ రామోహన్.

ఈ విషయం రంగనాథం గారు చనిపోయే ముందు రామోహన్‌కు చెప్పడం జరిగిన నాటి

# తండ్రి చెప్పిన కథ

రచన :
శ్రీ వి. వి. రమణమూర్తి.

స్టేట్ బ్యాంక్ ప్రక్కగా ఒక ఫియట్ కారు దూసుకుపోతుంది. కారు చీకటిగావున్న గాఢ అంధకారంగావున్న, నిశ్శబ్ద వాతావరణం ఆవరించివున్న ఆ ప్రదేశంలో వణుకుతున్న కంఠంతో "సచ్చాను బాబోయ్" అన్న కేక అస్పష్టంగా వినిపించింది కారులోవున్న రామ్‌మోహన్‌కు.

"డ్రైవర్ ... స్టాప్ ... ఏంటా కేక" రామోహన్ ఆతృతగా అడిగాడు.

"ఏం లేదండయ్యగారు ... ఎవర్తో ముసలిలాగుంది. మన కారు కిందే పడినట్టుంది మన దోవన మనం పోదామండి. చేరదీస్తే బోలెడు చికాకులుంటాయండి" అంటూ డ్రైవర్ కారు స్పీడు పెంచబోయాడు.

"డ్రైవర్ ... చెప్తుంటే నీక్కాదూ ... చేరదీస్తే ఏం జరుగుతుందో నాకు తెల్సు. కార్ బ్రేక్ చెయ్ క్విక్" రామోహన్ అధికారపూర్వకంగా తెలియజేసాడు.

విధిలేక కారు బ్రేక్ వేసి, కారు క్రింద పడ్డ ముసలమ్మను కారులో కూర్చో బెట్టి తరువాత ఏం చేయాలి అన్నట్టు ముఖః పెట్టాడు డ్రైవర్, రామోహన్ వైపు చూస్తూ.

హాస్పిటల్‌కు పోనీ... ఈసారి రామోహన్ ఆజ్ఞాపిస్తున్నట్లు చెప్పాడు.

♦ ♦ ♦

"మిస్టర్ రామోహన్ ... ఈమెకు బ్లడ్ ఎక్కువగా పోయింది. బ్లడ్ బాంక్‌లో బ్లడ్స్ ఏదీ ఈవిడ బ్లడ్‌కు సరిపడలేదు. ఏం చెయ్యాలి అన్నదే ఆలోచిస్తున్నాను" అన్నారు డాక్టర్.

నా బ్లడ్ టెస్ట్ చేసిచూడండి సరిపోతే ఎంత బ్లడ్ కావాలో తీసి ఇవ్వండి అన్నాడు రామోహన్.

డాక్టర్ రామోహన్ బ్లడ్ టెస్ట్ చేసి—

"మీ బ్లడ్ మాచ్ అయింది, కానీ "అంటూ సంకోచించాడు డాక్టర్.

"ఏమిటండి డాక్టర్ ... అంటూ ఆగిపోయి." ప్రశ్నించాడు రామోహన్.

"మీ బ్లడ్ అనవసరంగా ఒక ముష్టిదాని కోసం వేస్ట్ చేయడం బాధగా వుందండి."

"డాక్టర్, లక్షాధికారి కయినా, బిక్షాధికారి కయినా ప్రాణం ప్రాణమే! నాకు అలాంటి బేదా లేమీ లేవు డాక్టర్! యుప్రొసీడ్. అని సాధారణంగా అన్నాడు రామోహన్.

చేసేదేమీ లేక రామోహన్ బ్లడ్ ముసలమ్మకు సరిపడినంత తీసి ముసలమ్మను బ్రతికించాడు డాక్టర్.

♦ ♦ ♦

ముసలమ్మ కోలుకుంది. రామ్‌మోహన్ ఇంటికి వచ్చి కాళ్ళమీద పడి ఏడవటం మొదలు పెట్టింది. దేవుడిలా వచ్చి, మీ రక్తం ఇచ్చి నన్ను బతికించారు బాబూ, మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలియదు బాబూ, అంటూ జీర బోయిన గొంతుకతో బాబుగారూ! నేను దయసేత్తానండి అని అస్పష్టంగా, జీరబోయిన గొంతుకతో లేని బలం తెచ్చుకొని పలికింది.

"ఎక్కడికిపోతావిప్పుడు" జాలిగా ప్రశ్నించాడు. "ఎక్కడి కని సెప్పను బాబు! మాలాటోలి బతుకులు తెగిపోయిన గాలిపటం లాటిది బాబూ, ఎప్పుడు యెక్కడుంటామో, ఎప్పుడెక్కడ సత్తామో సెప్పలేం బాబూ,

కొద్దిసేపటికి రత్నం సేదతీరింది. అంతలో సోముతల్లి వచ్చి, "ఒరేయ్ సోమూ! యిక్కడకు రావద్దని ఎన్ని సార్లు చెప్పాను!" అని, సోముచేయి పట్టుకొని ఎడా పెడా కొట్టింది. సోము వెక్కి వెక్కి ఏడుస్తూ, "హాఁ... హాఁ...హామ్మో! రత్నక్కకు భఁ...భఁ...బాగో లేదమ్మో యీ రాత్రికిక్కడే పడుకుంటానమ్మో!"

"వద్దు నువ్విక్కడున్నావంటే కాలో రెక్కో విరిచేస్తాను. పద, మనింటికి పోదాం! అది చచ్చినా నొచ్చినా ఎవడికిరా?" అంటూ కొడుకుని లాక్కుంటూ పోయింది. రత్నం చూసి బోరున ఏడ్వడం తప్ప, యేం చేయలేకపోయింది. దిక్కు వరని దేవునిఫొటోవంక చూసింది.

♦ ♦ ♦

జగన్నాథం, ఎస్.డి.సి., ఎ.సి.టి. ఆఫీస్, బ్రాకెట్‌లో ఔట్ అనివున్న నేమ్‌బోర్డు కనిపిస్తున్న యింటి వద్దకు పోస్టుమాన్ వచ్చి, 'పోస్టు' అని పిలిచాడు.

తలుపులు తెరచుకున్నాయి. జానకి వచ్చి కవరు తీసుకొని ఫ్రమ్ అడ్రస్ శ్రీమతి వెంకటరత్నం, కేరఫ్ సూర్యారావు అని చూసి, లోన విషయం తెలుసుకోవాలని వుద్దేశ్యంతో కవరు అంచు నీటితడిలో వేరుచేసి చదవ సాగింది—

"పూజ్యులైన జగన్నాథం అన్నయ్యకు నీ చెల్లి వెంకటరత్నం నమస్కరించి వ్రాయునది. నేను చేసిన మహాపరాధానికి క్షమించమని నేటికికూడ వేడుకుంటున్నాను. నేను హిస్టీరియా జబ్బుతో బాధపడుతూ నీకు బరువై కూర్చున్నాను. నన్ను పెళ్ళాడేవారే లేరనుకున్నాను. సూర్యారావుగారు మంచి హృదయులు, వుదారస్వభావం గలవారు నాలో లోపంవున్నా నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించి ఆదరిస్తున్నారు. అతడు మీకు బావగారు కాకపోయినా నాకు మాత్రం భర్త. లేమివోనైనా సుఖంగానే జీవిస్తున్నాం. కాని, విధికి బలియై న్యాయం కోసం పోరాడితే కొన్ని కారణాల వలన నా భర్త జైలుకి పోవల్సివచ్చింది. కొద్ది రోజుల్లో రాగలరు."

"మాతృసమానురాలైన జానకి వదినగార్కి రత్నం మరదలు నమస్కరించి వ్రాయునది. నీ దగ్గర చిన్న పిల్లలా ముద్దుగా పెరిగాను. నేను చేసింది తప్పుపనే అంటే నన్ను మరచిపొండి, మరచిపోలేకుంటు కాదొక చిన్నకోర్కె తెల్పుచున్నాను. మాకు జరుగుబాటు తక్కువైనందుకు గాబోలు మీకంటె ముందుగా కష్టాల కోసం నాకా భాగ్యం కల్పించాడు. నెల తప్పి ఏడవ మాసం గడుస్తోంది. నేను సూర్యారావుగారితో వెళ్ళిపోతూ మీకు చీటిరాసి తెలియపర్చాను. ఇది నా రెండవ వుత్తరం. మూడవ వుత్తరం నేను చచ్చిపోయిం తరువాత చదవగలరేమో చచ్చేముందు మిమ్మలను చూసేభాగ్యం కల్పించండి. నా ఆరోగ్యం అంతంతగానే వుంది."

ఇట్లు,
మీ రత్నం.

భర్త కోపానికి జడిసి మామూలుగా కవరు అంటించి, తెలియలేనట్టుగా టేబుల్ మీద పెట్టేసింది. కాని, ఆమె మనసు మాత్రం రత్నంను వెళ్ళిచూడాలని వుత్సాహం పడుతోంది. యెలా సాధ్యం? పిల్లి మెడలో గంట కట్టినంత పనవుతుందని మాట వరసకైనా భర్తతో ప్రస్తావించకుండా వూరుకుంది.

తర్వాత జగన్నాథం కూడ చదివి పౌరుషంతో అభిమానం దెబ్బతింటుందని భార్యతో ప్రస్తావించకుండా తెలియలేనట్టుగా నటిస్తూ మరోప్రక్క వెళ్ళి చూడాలని రక్తసంబంధం తెగనితీగగా మనసులాగుతుంది. యిలా తపనపడుతూ తపస్సులో మునిగిన వాడిలా కాలం గడేపేస్తున్నారు.

(సశేషం)

ప్రతి పేనాలకు సరిపోవు...

సర్జన్ ఇంక్

